NSS Unit-I ,II, III & NCC in association with IQAC as a part of " **Swacchta Hi Seva** " Campaign **on 1st October, 2023** the Students of our college render their services by removing plastic and waste materials near bus stand and raithu bazar vuyyuru.








# ఉయ్యూరులో స్వచ్ఛతా హి సేవ

జడ్పీ హైస్కూల్ ఆవరణ శుభ్రం చేస్తున్న ఇండియన్ బ్యాంకు ఉద్యోగులు

**ఉయ్యూరు, అక్టోబరు 1 :** ఉయ్యూరు, పరిసర గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించి శ్రమదానం చేసి రోడ్లు, పాఠశాలలు, బస్టాండ్ పరిసరాలు శుభ్రం చేశారు. ఏజీ అండ్‌ఎస్ జీఎస్ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీరామ్, ఎన్ఎస్ఎస్ విభాగ అధిపతులు శేఖర్‌బాబు, శ్రావణి, ఎండీ నూర్ తదితరులు బస్టాండ్, రైతుబజార్ ప్రాంగణం శుభ్రపరచి ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేశారు. వివేకానందనగర్ కాలనీలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, వైస్ చైర్మన్ సురేశ్ బాబు, కో-ఆప్షన్ సభ్యుడు ఖలీల్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణను ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, స్థానిక బ్రాంచి మేనేజర్ నరసింహారావు, అసిస్టెంట్ మేనేజర్ ప్రఫుల్‌కుమార్, సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ జీవీ రమణ, ఉపాధ్యాయులు శుభ్రం చేశారు.